కథానిక :—

# పరివర్తన

రచన: "బేతంచర్ల"

సంతోషంగా యింట్లో అడుగు పెట్టాడు కుమార్. ప్రతిదినం చిరునవ్వుతో తలుపు దగ్గరే స్వాగతమిచ్చే తల్లి ఆ రోజు యథా స్థానంలో అగుపించలేదు. క్రింద అన్ని గదులు వెదికాడు కుమార్. ఎక్కడా అగు పించనందున ఆశ్చర్యపోయాడు కుమార్

'అప్పా! అమ్మగారెక్కడరా?' బల్లపై కుండీలో పూలు సర్దుతున్న అప్పను అడి గాడు.

'అమ్మగారు, అయ్యగారు పైన వుండారు దొరా!' అన్నాడు అప్పు.

'పైన వున్నారా? ఆశ్చర్యంగా వుందే!' అంటూ పైకి వెళ్ళాడు కుమార్!

పడకగదిలో ఎదురుగా గోడకు సమీపంగా వున్న మంచంపై జానకమ్మ పడుకొనివుంది. మంచానికి దగ్గరగా పడక కుర్చీలో కూర్చొని యున్నాడు ప్రకాశరావు. గది అంతటా నిశ్శబ్ద వాతావరణం నిండియుంది.

కుమార్‌కు వింతగా తోచింది.

'అమ్మా!' తలుపుదగ్గర నిలుచునే పిలి చాడు.

కుమారుని పిలుపువిని నెమ్మదిగా కళ్ళు తెరిచి ఎదురుగా నిలుచున్న కుమార్ వంక చూచాడు. స్వతహాగా గంభీరుడైన అతనికి కుమారుని చూచేసరికి హృదయం బాధతో కుమిలిపోయింది. అప్రయత్నంగా కళ్ళలో నీళ్ళు నిలిచాయి. తల్లిదండ్రుల విచిత్ర ప్రవ ర్తన చూచేసరికి కుమార్‌కు గాభరా ఎక్కు వైంది.

'సంగతేమిటి నాన్నగారు? మీ రిద్దరిలా ఎందుకు బాధపడుతున్నారు?' ఎదురుగా నిలువబడి ప్రాధేయ పూర్వకంగా అడుగు తున్న కుమార్ ముఖంలోని చూడలేక పోయాడు ప్రకాశరావు. చేతిలోని వుత్త రాన్ని కుమార్ కందించాడు. అతను ఆదు ర్దాగా దాన్ని మనసులో చదువుకొన్నాడు.

శ్రీ ప్రకాశరావుగారికి,

వందనములు!

ఆలశ్యంగా వుత్తరం వ్రాస్తున్నందుకు మన్నించండి. మొదట్లో మీ సంబంధానికి మే మంతా సుముఖత చూపించాము. ఆ సంగతి మీకు తెలిసిందే! కాని...క్షమిం చండి... అమ్మాయికి మీ అబ్బాయి నచ్చ లేదు. అమ్మాయి కిష్టంలేని పెళ్ళి చేయడం నాకు యిష్టంలేదు. ఇలా నిర్మొహమాటంగా వ్రాస్తున్నందుకు క్షంతవ్యుడను.

శెలవ్!

కామేశ్వరరావు

'ఇదా సంగతి! ఇంత మాత్రానికి మీ రిరువురూ విచారించడ మెందుకు నాన్నా! నే నేమయినా ఆడపిల్లనా పెళ్ళి కాదేమోనని విచారించడానికి' నవ్వుతూ అన్నాడు కుమార్.

'ఆడపిల్లవయియుంటె, కోరిన కట్నం పడేసి కొండమీది కోతినయినా తెచ్చేదాన్ని' తన సంక్షోభాన్ని తెలిపింది శాంతమ్మ.

'అంత డబ్బూ యిచ్చి కోతినన్న మాట నీ వల్లుడుగా తెచ్చికోవేది. మంచి కోరికే' గల గల నవ్వాడు కుమార్.
'నీకు అంతా వేళాకోళమే నబ్బాయి!' మూతి ముడుచుకొంది శాంతమ్మ.

కుమార్ శాంతమ్మ దగ్గరచేరి కన్నీళ్ళు తుడుస్తూ అన్నాడు. 'లేకపోతే ఏమిటమ్మా డబ్బుతో మనుషులను కొనగలమేమో గాని మనసులను కొనగలమా? మనస్సులేని మనువు ఏం సంతోషాన్నిస్తుంది. నీవే ఆలోచించి చూడు. ఒకవేళ నీవే ఆ అమ్మాయి పరిస్థితిలో వుండి వుంటే నాలాంటి వాడిని చేసుకో గలవా? ప్రతి ఒక్కరికి కనీసపు కోరిక లుంటాయి. అందమయిన భర్త కావాలను కోవటం సహజం. నాలాంటి అందవికారిని చేసికొని...

'అపరా! నీ వేమయిన కుంటివాడివా, గ్రుడ్డివాడివా? ఇప్పుడేమయితే యిలాగున్నావు కాని...' అంటూ వలవలా ఏడ్చింది.

'అబ్బ! పోనిద్దూ. మాటిమాటికి గతం తలుచుకొని బాధపడితే లాభమేమిటి? అంటూ నాన్నవైపు తిరిగి మీరయినా చెప్ప రాదూ నాన్నగారూ?' అన్నాడు.

'అమ్మాయి ముచ్చటగావుంది. మొదట ఒప్పుకొంటే ఎంతో మురిసిపోయా! ఇంతకూ నాకీ జన్మలో కోడల్ని చూచే యోగముందో లేదో?' అంది శాంతమ్మ.

'మా అమ్మ ఆమాట యిప్పటికి కనీసం వందసార్లయినా వల్లించి యుంటుంది. అంత అందంగా వుందా అమ్మాయి?' అడిగాడు ప్రకాశరావు.

కుమార్ కళ్ళముందు ఒక్కసారి 'ఆ అమ్మాయి' నిలిచింది. అపరంజిలాంటి శరీరం! కోలముఖం చక్కని ముక్కు వంపుతిరిగిన కళ్లు నవ్వితే సొట్టపడి కన్పించే నున్నని చెక్కిళ్లు చూచిన వారెవరైనాసరే పరవశ మవకతప్పదు.

'ఆ!... గగనకుసుమం నాన్నగారు!' తలవంచుకొని వెళ్ళిపోయాడు కుమార్.

## 2

రిక్షాలోంచి ఒంటరిగా దిగిన కుమార్‌ను చూచి ఆశ్చర్యపోయింది కోమలి. 'ఆదేమిట్రా అన్నయ్యా! అమ్మ రాలేదేం?' అంది.

'అన్నీ, తర్వాత చెబుతాగా...' అంటూ తన ఎదురుగా నిలుచున్న కోమలిని నఖశిఖ పర్యంతం ఒక్కసారి చూచాడు. విశాలమైన ముఖంపై అప్పుడే తలంటుకొన్న తడిముంగురు లు బిల్లిగా పడాయి. నల్లని కురులతోడి పచ్చని ముఖం మిలమిలా మెరిసిపోతోంది. ముఖంలో ఏదో కొత్తదనం వచ్చేసింది.

'అదేమిట్రా అల్లా మింగేవాడిలా చూస్తావు ?' అంది కోమలి.

'అబాంఫం వేస్తున్నావు చెల్లాయి! మింగే వాడు ఓమూల ఆకలితో వస్తున్నాడు ! నేను కాదు' అన్నాడు కుమార్.

'పోరా ! నీ వేళాకోళాలకేం సమయం లేదులాగుంది' సిగ్గుతో తల దించుకొంది కోమలి.

'అబ్బో ! ఎంత సిగ్గు ముంచుకొచ్చేసింది. ఇప్పుడు అమ్మాయిగారి ముఖంలో పూర్తిగా పెళ్ళికళ వెలిగిపోతోంది' అన్నాడు కుమార్.

'అది సరేగాని, యింటికి వచ్చిన అతిథిని, అందులో ప్రియమైన అన్నయ్యను యిలా నడివీధిలో నిలువబెట్టడమేన లేక...'

'తగ్గవోయి తగ్గు! మా లావు అతిథివి వచ్చావు. తెల్లవారితే పెళ్ళనగా యిప్పుడు దిగబడ్డావుగాని...' మెల్లగా అంటించింది అప్పుడే బయటికి వచ్చిన కోమలి తల్లి.

'అమ్మకు ఒంట్లో బాగలేదు పిన్నీ!' నెమ్మదిగా అన్నాడు కుమార్.

'అరే !... జ్వరమా !...' ఆదుర్దాగా అంది కోమలి.

'అదేం కాదు చెల్లి !.... కొద్దిగా మనోవ్యాధి, అన్నీ చెబుతాగా పదండి' అంటూ లోపలికి దారితీశాడు.

కాఫీగ్లాసు ట్రేలో వుంచుతూ, అదసంగతి! అమ్మకేమో అమ్మాయిపై మనసయింది. కట్నం ఏమీ లేకుండా చేసికొంటానని చెప్పిందికూడా. కాని అమ్మాయికి నేను నచ్చలేదని తెలిసేసరికి యిక ఈ విశాల పృథ్విలో తనకు కోడళ్ళే దొరకనట్లు బాధ పడుతోంది' అన్నాడు కుమార్.

గాఢంగా నిట్టూర్చింది కోమలి. 'లోకంలో పైపై మెరుగులకు, వేష భాషలకు మోసపోతారేకాని మనిషిలోని విలువను తెలిసికోవడం చాలామందికి చేతకాదన్నయ్యా కాని ఆ అమ్మాయి నా ఎదురుగా యుంటె...

'ఓ... కోమలీ !... ఇక్కడున్నావా ?... నీ కోసం యిల్లంతా గాలించా !' ఆకస్మాత్తుగా గదిలోకి వూడిపడింది ఓ మెరుపుతీగ. ఎదురుగానున్న కుమార్‌ను చూచి తత్తరపోయింది. 'మళ్ళీవస్తాలె' అంటూ తప్పించుకొని పోయింది.

'రావే జాని ! క్రొత్తవాళ్ళెవరు లేరులే!... అంటూ జానకి జబ్బపట్టుకు లాక్కొచ్చింది కోమలి.

'ఇది నా స్నేహితురాలు జానకి. బి. ఎ. లో యిద్దరం క్లాస్‌మేట్స్' అంటూ పరిచయం చేసింది.

'నమస్తె !' తల వంచుకొని అన్నాడు కుమార్.

'ఇతను మాన్నయ్య కుమార్ ! నాగపూర్ యూనివర్సిటీ గోల్డుమెడలిస్టు. కర్నూలు కాలేజిలో పబ్లిక్ అడ్మినిష్ట్రేషన్ లెక్చరర్. అంది కుమార్‌ను పరిచయం చేస్తూ.

'నమస్తె !' కొద్దిగా తడబడుతూ అంది జానకి.

ముగ్గురూ కూర్చున్నారు. ముగ్గురిమధ్య ఒక్క క్షణకాలం గంభీర నిశ్శబ్ద ఆవరించింది.

'అల్లా బయట వెళ్ళివస్తా చెల్లి!' బయటకు వెళ్ళిపోయాడు కుమార్.

వెళ్ళిపోతున్న కుమార్‌వైపు చూస్తూ 'ఇతను మీ అన్నయ్యేమిటి ! నీ కన్నయ్య వున్నట్లు నాతో చెప్పావుకా దెప్పుడూ ?' అంది జానకి.

'తోబుట్టువు కాదు జాని ! కాని అంతకంటె ఎక్కువె వాళ్ళమ్మ, శాంతమ్మ నిజంగా పేరుకుతగ్గమనిషి అన్నపూర్ణలాంటిది'

'అలాగా ! మరి, ఆవిడ రాలేదేం ?'

'మనోవ్యాధి మొదలైందట'

'ఆదేం ?'

కుమార్ చెప్పిన సంగతంతా చెప్పింది కోమలి.

'ఇది మరీ బాగుందే! ఆ అమ్మాయికి నచ్చకపోవడంలో తప్పేముంది ? దానికేంగాని...యితను నీ కన్నయ్య ఎలాగయ్యాడు? అంది జాని.

'అదా ! నా అదృష్టం ! బి. ఎ. ప్యాసయ్యాక నాగపూర్‌లో ఎం. ఎ. కు అప్లయి చేశాను. ఇంటర్వ్యూ వచ్చించి. నాగపూర్ స్టేషన్‌లో దిగి ఎక్కడికి వెళ్ళాలో తెలియక తికమక పడుతున్నాను...

'ఓ... మీరు తెలుగువారిలా గున్నారే' అన్న పలుకులకు వెనక్కుతిరిగి చూచా ! తెల్లని దుస్తులలో చిరునవ్వు చిందిస్తూ నిలుచున్నాడు కుమార్

'అవునండి ! నాకు హిందీరాదు. పైగా ఈ వూరు క్రొత్త...' అన్నాను.

'ఏం పనిమీద వచ్చారో తెలిసికోవచ్చా ! అన్నాడు.

చెప్పాను.

'అలాగ ! అయితే వుడ్ బి జూనియర్ అన్నమాట ! ఈ వూర్లో సెక్యూరిటీవున్న మంచి హోటళ్లు లేవు. అభ్యంతరం లేకుంటె నా సాక్షిలో ఈ పూట వుండండి. సాయంకాలం ఏదైనా హాస్టలులో ఏర్పాటు చేస్తాను అన్నాడు.

కల్లాకపటంలేని అతని మాటలపై నాకు నమ్మకం కలిగింది.

'Thanks... please...' అన్నాను.

అతనే రిక్షా కుదిర్చి తన రూమ్‌కు తీసికెళ్ళాడు. హోటలునుండి క్యారియర్ తెప్పించాడు. మధ్యాహ్నం యింటర్వ్యూ, అయిపోయాక మా యూనివర్సిటీ ప్రక్కనే వుండె 'లేడిస్ హాస్టలు' లో చేర్పించాడు.

'స్మార్ట్ మానర్స్' అంటె చాలామందికి తెలియదు. అతని మర్యాద, ఆదరణ, ఎప్పుడూ నవ్వుతూవుండే ఆ ముఖం ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తుంది. ఫస్ట్‌సైట్ యీజ్ ది బెస్ట్ సయిట్' అంటారు. మొదటి చూపులోనే నా హృదయంలో అతనికి స్థలమిచ్చాను. అంతటి, మంచి హృదయం, తెలివితేటలు, అందం కలవాడిని...

'అందగాడా!' మధ్యలో అంది జాని.

'ఇప్పుడు కాదులె! అప్పుడు! ప్రతిమరాట అమ్మాయి అతనంటపడి చచ్చేది. ఏదో ఒక సాకుతో మాట్లాడించేవారు. అమ్మాయిలు మాట్లాడుతున్నారని ఎల్లాంటి 'ఇల్ ఒపీనియన్' తో చూచేవాడు కాదు. అప్పుడు

( తరువాయి 17 వ పేజి )

# పరివర్తన

( 8 వ పేజీ తరువాయి )

( 8 వ పేజీ తరువాయి )

యిప్పటి ముఖంలా నల్లబారి, స్ఫోటకం మచ్చలుండేవి కావు. నిగనిగలాడే బేనీష మామిడి పండు రంగుతో చాలా ఆకర్షణీయంగా యుండేవాడు. నిగనిగలాడే గిరజాల జుట్టు, ప్రిదీప్ మీసం కట్టుతో సూట్ వేస్తే సినిమాలో హీరోలను తలదన్నేలా గుండేవాడు...'

'మరి యిలా గెందుకయ్యాడు?' ఆసక్తితో అడిగింది జాని.

'చెప్తాను.. పరీక్షలింక రెండు నెలలున్నాయనగా 'అమ్మ' పోసింది. దాదాపు యిరవై రోజులు పీడించి పిప్పిచేసింది. మన్మధుని అందమయితే మనం చూడలేదు. కాని కళ్ళెదుట కనిపించే అందం అంతమయింది. ఇలాటి రూపు ఏర్పడింది. నెలరోజులు కుమార్ పేరంట్సు నాగపూర్‌లో వుండివెళ్ళారు. కుమార్‌ను చూచినప్పుడెల్లా శాంతమ్మ హృదయం గలగలలాడి పోతుంది. దానికితోడు ప్రీతి సంబంధం తిరిగిపోతూంది... అందుకని ఆవిడ ఈమధ్య మనోవ్యాధిలో పడ్డది.

"అయ్యో!" జానకి కళ్ళలో నీళ్లు నిలిచాయి.

'అయినా కుమార్‌కేం లోటు జాని! ఒక్క అశాశ్వతమయిన అందం తప్ప. అలాగని కురూపి కాడుకదూ! కుమార్ మంచి గాయకుడు. కంఠమెత్తి పాడితే రాళ్ళు కూడ యిట్టే కరిగిపోతాయి. రేడియోలో తరుచు ప్రోగ్రాములు యిస్తుంటాడు. ప్రఖ్యాత గాయకుడు మోహన్‌కుమార్ పేరు విని వుంటావనుకొంటా'

'ఏమిటీ!... కుమార్ పూర్తిపేరు మోహన్ కుమారా!' ఆశ్చర్యపోయింది జాని.

'అంతేకాదు. మంచి రచయిత. అనుభవైకమైన సహజమైన సన్నివేశాలతో, చక్కని సంభాషణలతో పాఠకులను మరో ప్రపంచంలోకి నడిపించే రచనాశక్తి వుంది అతనిలో. ఆమధ్య నవలా రచనా పోటీలో ప్రథమ బహుమతి పొందిన 'పరాజిత' నవల కుమార్ వ్రాసిందే!...

'అంటే .. 'ప్రిశాంత' యితని పెన్‌నేమ్ అన్నమాట!' ద్విగుణీకృత ఆశ్చర్య సంభ్రమాలతో స్తంభించిపోయింది జాని.

'అవును జాని! సరస్వతి, సంగీతం మిళితమైన మేలిమి బంగారం. అన్‌కట్ డయమెండ్‌లా ఈ క్రొత్తరూపంలో దాగియుందతని గొప్పతనం. ఇల్లాంటివారు అందరికి లభించరు. మొదట్లో యితన్ని నా హృదయపూర్వకంగా ప్రేమించా. నా సర్వస్వం అతని పాదాంకితం చేయటానికి సిద్ధపడ్డా. కాని కుమార్ నన్ను 'సిస్టర్'లా చూస్తున్నాడని తెలిసినప్పుడు ఎంత బాధపడ్డానో నా హృదయానికి, దాని కర్త అయిన ఆ భగవంతునికే తెలియాలి. కాని భార్యగా పొందే సౌఖ్యంకంటే చెల్లిగా రెండింతలు సౌఖ్యాన్ని ప్రేమను పొందుతున్నాను. పెళ్ళిచూపుల రోజు 'ఆ అమ్మాయి' బాహ్యరూపాన్ని చూచిందే గాని ఆంతరంగిత సంగతులు తెలుసుకో లేకపోయింది' విషాదంగా కుమార్ సంగతి తెల్పింది.

'ఆ అమ్మాయికి మాత్రం యివన్నీ ఎలా తెలుసు?'

'నిజమే! అందువల్లే జీవితంలో చాలా 'ఛాన్సు'లను చేతులార పోగొట్టుకొంటాం'

'అరె!... ఇంకా కబుర్లలోంచి తేమల్లే వుందే' అంటూ కుమార్ లోపలి కొచ్చాడు.

'ఏవో మామూలు కబుర్లేలే! ఆడవాళ్ళ మాటలకు అంతువుండదుగా!... తర్వాత అమ్మతో చెప్పావా! 'ఆ అమ్మాయిని' మించిన అందగత్తెను కోడలిగా తెచ్చే బాధ్యత నాపై నుందని. అందాక ఎందుకు, కావాలంటె మా జానిని చేసికోరా!... ఏం!... 'ఆ అమ్మాయి' కంటె అందంగా లేదా?' అంది కోమలి.

'ఏమే, మా అన్నయ్యను చేసికోవా?' అంది జానివైపు తిరిగి.

'పోదూ! నీ వేళాకోళం నువ్వూను' అంది సిగ్గుపడుతూ జాని.

'ఏరా అన్నయ్యా?'

'ఆ! ఆ! అన్నీ నీ చేతిలో వున్నట్లే... పద! పద! అవతల భోజనాలకు వేళవుతోంది' అన్నాడు కుమార్.

'ఇదిగో!... ఒరే అన్నయ్యా! మగవాళ్ళకు నీవు, ఆడవాళ్ళకు జాని కావలసినవన్నీ చూస్తుండర్రా! మీ యిద్దరూ కో–రెప్రిజెంట్‌టివ్స్ నా దగ్గరకు మీ మీద ఫిర్యాది వచ్చిందో...'

'రాజీనామా యిచ్చేస్తాం' అన్నాడు కుమార్.

'ఒప్పుకొనే దెవడోయి!'

ముగ్గురు నవ్వుకొన్నారు.

## 3

పచ్చని తోరణాలతో యిల్లు కళకళ లాడుతోంది. పెళ్ళివాయిద్యం మనస్సుకు హాయిని ఆనందాన్ని కలిగిస్తోంది. పెళ్ళి పందిట్లో హడావుడిగా తిరుగుతున్నాడు కుమార్. ఇటువైపు కుమార్, అటు ఆడవాళ్ళవైపు జానకి నిలిచినచోట నిలువకుండా తిరుగుతున్నారు.

'కుమార్‌గారు'

ఉగ్రాణం గదిలోకి వెడుతున్న కుమార్ ఠకీమని ఆగాడు. తలఎత్తి చూచాడు. ఎదురుగా జానకి అరటిపళ్ళ పళ్ళెం మొయ్యలేక నిలుచుంది.

'అబ్బ! చాలా బరువుగావుంది. అలా పందిట్లోకి సాయం పట్టరూ' ప్రాధేయపడింది.

'ఈమాత్రం బరువునే మొయ్యలేకపోతే ముందు ముందు సంసారభార మెల్లామోస్తారో పాపం!' పళ్ళెం చేతిలోకి అందుకొంటూ అన్నాడు.

'ఇప్పటిలాగ ఎవరో మీలాంటి సహృదయుల సాయం వుంటుందిగా!' అంది జానకి.

'నిజమే! ఎవరో అదృష్టవంతులు. అందరికీ లభించదుగా ఇల్లాంటి చాన్స' అన్నాడు జానకి కళ్ళలోకి కొంటెగా చూస్తూ.

'అక్షరాల నిజమే! అదృష్టవంతులు ఎప్పుడూ తెర మరుగునే వుంటారు' అంటూ ముందుకు సాగింది జానకి.

పసుపు పచ్చని దుస్తుల్లో పెళ్ళికూతురు పెండ్లికొడుకు ఆకర్షణీయంగా వున్నారు. ఈ పెళ్ళి,మాంగల్య బంధన ఓ విధమైన అనుభూతి! క్షణం క్రిందటివరకు పెళ్ళికూతురు పెళ్ళికుమారుడు ఒకరినొకరు ఎరుగరు ఆ కాస్త మూడుముళ్ళు పడగానే ఎంతో తెలిసున్న వారికంటె చనువుగా ముచ్చటగా ఒకరిపై నొకరు పసుపుబియ్యం వేసుకొంటున్నారు.

'ఏమండోయ్!'

అరటిస్తంభాని కానుకొని ఏదో అనిర్వచనీయ ఆనందాన్ని అనుభవిస్తుంది జానకి. కుమార్ పిలుపు వినిపించిందికాదు.

'మిమ్మల్నే!'

మెల్లగా భుజంపై చేయివేసి తట్టేసరికి జానకి ఉలిక్కిపడింది. తన్ను తాకింది కుమార్ అని తెలిసికొన్నప్పుడు తత్తరపోయింది.

'ఏ లోకంలో వున్నారా?' నవ్వుతూ అన్నాడు.

'ఆ!...... ఏమిటి?' అర్థంకాక అంది జానకి.

'అంత పరధ్యాన్నంగా వున్నారేమిటండీ! మీరూ ఒకరోజు పెళ్ళికూతు రవతారుగా! తొందర దేనికి'

'అబ్బ! ఏమిటండీ వేళాకోళం?' అంటూ యిటూ చూస్తూ

'ఆ చెల్లికి తగిన అన్నగారె!' అంది.

'ఒక్కదానిలో తప్ప!'

'ఏందులో!'

'అందంలో!'

జానకి ముచ్చటయిన ముఖం ముడుచుకపోయింది. జాలిగా అతని ముఖంలోచూస్తూ తల దించుకొంది.

కుమార్ విషయం మార్చాడు.

'పెళ్లికుమారుడే అందంగావున్నాడు కదండి?'

'ఆ!...'

'మీకు నచ్చాడా! నాకు మాత్రం చాలా బాగా నచ్చాడు. ఇద్దరూ చిలుకా గోరువంకలా గున్నారు.'

జానకి పలికింది కాదు.

'మీ రేమాలోచిస్తున్నారో నాకుతెలుసు చెప్పనా?'

'ఏమిటి' అన్నట్లు తల ఎత్తింది.

'నా కెలాంటివా రొస్తారో! అని కదూ? నే చెబుతున్నాగా ఇతనికంటే అందగాడు హోదా కలవాడు వస్తాడు మీకు. రావాలని కోరుకొంటున్నాను మీలాంటి అపర సౌందర్యరాశికి.

జానకి మనస్సు గిజగిజలాడింది ఎందుకో!

'ఆపండి!' గట్టిగా అరిచింది ముఖాన్ని చేతులతో కప్పుకొని వెళ్ళిపోయింది.

కుమార్ ఆశ్చర్యపోయాడు.

## 4

భోజనాల సమయం కావస్తోంది. జానకి ఎక్కడా అవుపించింది కాదు అప్పటికే ఏ నాలుగయిదు సార్లో అడిగింది కోమలి— జానకి అగుపించటంలేదేమని. ఇల్లంత వెదుకుతూ మూడవ అంతస్తులో ఆఖరునున్న జానకి గది కెళ్లాడు. కిటికీదగ్గర నిలువబడి ఎటో చూస్తోంది.

'క్షమించండి'

చటుక్కున వెనుతిరిగింది జానకి.

అధికారంలేని చనువుతో మీ మనస్సును గాయపరచానేమో! క్షమించరూ! అన్నాడు కుమార్.

ఛ! అవేంమాటలండీ. మీరు నన్నేమీ అనలేదు అంది జానకి.

'సరి వుదయంనుండి అమాంతం మాయమయ్యారు. చెల్లి ఎన్నిసార్లడిగిందనుకొన్నారు. దానికి ఎంత బాధగా వుందో! పెళ్ళికొచ్చిన మిమ్మలను బాధపెట్టాను. దయచేసి క్షమించి క్రిందికి రారూ!' అంటూ చేతులు జోడించబోయాడు.

'అయ్యో!...అదేంపనీ!' అంటూ అతని చేతులు పట్టుకొంది. మెత్తని తామరతూండ్లలాంటి చేతి వ్రేళ్ళనుండి కరెంటులా కుమార్ చేతులలోకి ప్రవహించింది స్పర్శానుభూతి.

అంతలో తేరుకొంది. తన కళ్ళలోకి నవ్వుతూ నిలుచున్న కుమార్నుచూచి సిగ్గుపడింది. చేతులు వదలి లేడిలా పరుగెత్తింది క్రిందికి

మెట్లుదిగి క్రిందికి వస్తున్న జానకిని చూస్తూ 'ఏమిటేవ్! పూర్తిగా నల్లపూస వయిపోయావ్!' అన్నయ్యేడీ అంది.

'బావుంది! మీ అన్నయ్య సంగతి నాకేం తెలుసు. నే నేమయిన 'గార్డియన్' నా ఆయనకు! లేక నా కొంగున కట్టుక తిరుగుతున్నా నను కొన్నావా?' అంది జానకి.

'బాప్ రె! నీ తీరుచూస్తె నిజంగానే మా అన్నయ్యను కొంగున ముడేసేదానిలాగే వున్నావు. అయినా నీలాంటి గయ్యాళి చేతిలో ఆ అమాయకుడు పడితే యింకేముంది. సఫా!' అంది కోమలి.

'ఏమో!.. మింగేస్తానా?'

'కాదు: పిండేస్తావు'

'ఎవరినీ?' అంటూ మేడదిగి వచ్చాడు కుమార్!

'ఎవరినా!' అంది కోమలి జానకివైపు చూస్తూ.

'చెప్పకే!' అన్నట్లు చూచింది జాని.

'మీ యిద్దర్నీను' అంటూ ఇరువురి చెవులు మెలెట్టింది.

'అబ్బా! ఇదా 'సోషల్ సర్వీస్'కు రివార్డ్' అంది చెవి తడుముకొంటూ జానకి.

'నిజంగా కావాలా రివార్డ్! నే యిచ్చింది పుచ్చుకొంటావా?' అంది కోమలి.

'ఏమిటో!' అంది జానకి.

ఓ క్షణం ఆలోచించి

'నిన్ను నా వదిన'గా చెసుకొంటా! యిష్టమేనా?'

'కోమల్!' గట్టిగా అరచాడు కుమార్.

జానకి హృదయం బాధపడింది. నెమ్మదిగా తల దించుకొంది.

'ఏమిటి చెల్లే! మరీ చిన్నపిల్లలా యితరులేమనుకొంటారో అని కూడ ఆలోచించవు' అంటూ జానకివైపు తిరిగి

'మా చెల్లెలిగపున క్షమాపణలు. మరోలా అనుకోకండి!' అంటూ విసవిస వెళ్ళిపోయాడు.

జానకి, కోమలిలు కొయ్యబారిపోయారు.

ఇంకా తెల్లవారకమునుపే కుమార్‌ను ఆదుర్దాగా లేపింది కోమలి.

'ఏమిటోయి! నిద్రయిన సరిగా పోనివ్వవు' అన్నాడు ఆవలిస్తూ.

'జానకి కనపడలేదు!' గాభరాగా అంది కోమలి.

దిగ్గున లేచాడు కుమార్.

'ఇదిగో!' అంటూ ఓ కాగితాన్ని కుమార్‌కిచ్చింది.

కోమలీ!

చెప్పకుండా వెడుతున్నందుకు మన్నించు. పెండ్లిలో నీ ఆదరాభిమానాలు జన్మలో మరువను.

నీ
జానకి

'అయ్యో!... ఎంతపని చేశావు చెల్లీ!'

'నే నేమన్నాను. ఏదో సరదాకి అన్నదానికి....'

'నీవు సరదాకే అన్నావు. అది నీకు, నాకు బావుంది. కాని ఆవిడ కెంత కష్టమనిపించిందో!'

'ఇందులో అంత కష్టపడటానికి, బాధపడటాని కేముందన్నయ్యా?' ఏం తోచక తికమకపడుతూ అడిగింది కోమలి. కుమార్ కోమలికి దగ్గరగావచ్చి ఆవిడ కళ్ళలోకి చూస్తూ 'చెల్లి! అమ్మ పెళ్ళికి రాకపోవటానికి నీ జానకే కారకురాలు' అంటూ తల దించుకొన్నాడు.

'ఆ!' ఆశ్చర్యంతో నోరు తెరిచింది కోమలి.

'అవును చెల్లి! నీకీ సంగతి తెలిస్తే బాధపడతావని, మే మిద్దరం అపరిచితుల్లా నటించాము. కొంపతీసి నీవు నా పెళ్ళిసంగతులు, అమ్మ రాకపోవడానికి కారణాలు జానకితో చెప్పలేదుకదూ?' ఆదుర్దాగా అడిగాడు.

'నాకీ సంగతులేం తెలియవుగా! నీ సంగతంతా తెలిపాను. నీవంటే చాలా గౌరవము. నీ గాథంతా విని ఎంతో జాలిచూపింది' అంది కోమలి.

'సానుభూతిమాట కేంగాని, నీ విలా చేయటంవల్లే యిలా దారితీసింది.'

'నీ వీ సంగతి మొదటే చెప్పాల్సిందినాకు!' 'జాని'ని తప్పక ఒప్పించేదాన్ని అది నామాట కాదనడం'

'ఇష్టంలేని పెళ్ళా!'

'అది అప్పటిమాట...'

'ఇప్పటి సంగతి తెలిసిందిగా!' అంటూ కుమార్ బయటకు వెళ్లాడు

కోమలి విచారంగా తల దించుకొంది.

'పెళ్ళికబుర్లేమిటి కుమార్! బాగా జరిగిందా' అప్పుడే పూరినుండి వచ్చిన కుమారుణ్ణి అడిగింది శాంతమ్మ.

'పెళ్ళికేమమ్మ! లక్షణంగా జరిగింది. పెళ్లి కుమారుడు చాలా అందంగా వున్నాడు. మన కోమలికి తగిన వరుడు. కాని సంతోషంగా 'కామెడి' జరగాల్సింది కాస్త ట్రాజిడిగా మారింది. అంతే' సోఫాలో వెనక్కివాలుతూ అన్నాడు.

'అదేమిటి?' ఆశ్చర్యపోయింది శాంతమ్మ.

'మనం పెళ్ళిచూపులకెళ్ళి చూసివచ్చామా! ఆ అమ్మాయి, జానకి! కోమలి ఫ్రెండట! పెళ్ళికొచ్చింది' అంటూ జరిగిందంతా వివరించాడు. 'చెప్పకుండా వెళ్ళిపోయిందమ్మా! పాపం, ఎంత బాధపడిపోయిందో!......' అన్నాడు బూట్లు విప్పుతూ కుమార్.

'అలాగా?' అంటూ నవ్వేసి పూరుకుంది శాంతమ్మ.

సహజంగావుండే ఆమె నవ్వు నా కెందుకో వెగటనిపించింది కుమార్‌కు. 'అమ్మకు చాలా సంతోషంగా వుందికాబోలు. తన కుమారుణ్ణి కాదన్నందుకు మాబాగా జరిగిందని సంతోషిస్తోంది కాబోలు. ఛీ! ఎంత మంచిదైనా ఆడది ఆడదే! అసూయ మాత్సర్యాలకు ఆలయం లాంటిది.' అని మనస్సులో అనుకొన్నాడు. మనసు దాచుకోలేక ఆ మాటే బయట కన్నాడు.

'ఎంతయినా ఆడబాన్ననిపించుకొన్నావమ్మా! నీకు, జానకికి జరిగిందానికి సంతోషంగా వుందికదూ?'

'తప్పు! అలా పెద్దవాళ్ళను అనకూడదు' వెనకనించి మాటలు వినబడ్డాయి.

కుమార్ వులిక్కిపడ్డాడు. అదే స్వరం! అదే మాధుర్యంతో కూడిన మందలిపు. వెనక్కు తిరిగాను. జానకి నవ్వుతూ టీట్రేతో ప్రత్యక్షమయింది తనను చూచి చిలిపిగా నవ్వుతున్నాయి ఆ కొంటె కన్నులు. కుమార్‌కు మతిపోయిం.. తను కలగనటం లేదుగా! కండ్లు బాగుగా నులుపుకొని మరీ చూడాడు. సందేహంలేదు జానకే!

'ఆ!... మీరు...మీరేనా?' న భ్రమాశ్చర్యాలతో అడిగాడు.

'ఏం? నేను నేనుగాక దెయ్యాన్ననుకొన్నారా?' నవ్వింది జానకి, టీపాయిని కిరింద బల్లపై నుంచుతూ. 'అక్కడ మే మెంత బాధపడ్డామో మీ కెలా తెలుస్తుంది? మీరు అలా...'

'రావటం తప్పంటూరా! ఆ చర్చ తర్వాత మొదట వేడి వేడి 'టీ' సేవించండి పాపం! ప్రయాణంవల్ల ఎంతగా అలిసిపోయారో!' ఆప్యాయంగా 'టీ' కప్పు అందించింది.

'అసలు మీ రిక్కడ ఎందుకున్నారో! నాకు అర్థం కావడంలేదు' అంటూ తల్లివైపు చూచాడు. శాంతమ్మ తనకేమి పట్టనట్లు కూర్చుంది గంభీరంగా!


'నా కిష్టమైనచోటికే వచ్చాను. పోనీ... రాకూడదంటూరా! అలా అయితే వెడతాను' తలుపువైపు దారితీసింది జానకి.

'కుమార్! కుమార్! వెళ్ళి ఆ రా ఇంటికొచ్చిన కోడల్ని వెళ్ళగొట్టడం 'సిరిరా మోకాలడ్డినట్లవుతుంది' ఊఁ... కదలవేంరా!' గాభరాపడుతూ అంది శాంతమ్మ.

'కోడలా!?' కొయ్యబారిపోయాడు కుమార్.

'అరెరె! ఎక్కడికమ్మా అలా బయలు దేరావు.

(తరువాయి 21 వ పేజీ)



ప్రతి అమావాస్యకు జరుగు బియ్యం దానము.

రుద్రయాగము, విష్ణుయాగము, దోసయజ్ఞము, కూష్మాండయజ్ఞము జరిగిన సందర్భంలో ఈశివ లింగేశ్వర ప్రతిష్ఠాపన జరిగినది.

ఈ క్షేత్రములో యాత్రికుల సౌకర్యార్థము రుక్మిణీమహల్ ధర్మశాలగలదు. ఆషాఢ కార్తీక మాసములలో బ్రహ్మోత్సవములు జరిగి వేలాది యాత్రికులు ఈ దివ్యక్షేత్రమునకు విచ్చేసి తరించుచున్నారు.

త్వరలోనే ఈ క్షేత్రము యావద్భారత ప్రముఖ పుణ్యక్షేత్రములలో ఒకటిగారూపొంద గలదని ఆశించుచున్నా.

ఈ ఆలయ ప్రతిష్ఠ కావించి తన తరము లోనే, అశేష భక్తానీకమునకు భక్తిభావము విస్తరిల్లేట్లు ఈ దేవాలయమును దిన దినానికి విస్తృత పరుస్తూ అనేక దేవతా విగ్రహాలను నెలకొల్పుతూ, ఆంధ్రదేశ ప్రముఖ యాత్రా స్థలాల్లో ఒకదానిగా రూపొందించిన భక్త నరసింహంగారి కృషి ప్రశంసనీయమైనది. వారిపై పాండురంగని కృప సర్వదా ప్రసరించుగాక!

రేకపల్లి సుబ్బారావు



## పరివర్తన

( 18 వ పేజి తరువాయి )

ఇదిగో! మీ నాన్నగారినుండి టెలిగ్రాం వచ్చింది. రాత్రి రైలు కొచ్చేస్తున్నాడు.' అప్పుడే యింట్లో అడుగు పెట్టిన ప్రకాశరావు గారు అన్నాడు. కుమార్ వైపు తిరికి 'మొత్తానికి గట్టివాడవోయి! పెళ్ళికివెళ్ళి పెళ్ళికూతురుని వెంటబెట్టుకొచ్చావు' అంటూ శాంతమ్మ వైపు చూచి 'నీ వన్నట్లు అందమైందేగాక, ఎంత చక్కని వినయం, విధేయత ఇంత మంచి అమ్మాయి నాకు కోడలు కావటం నిజంగా చాలా అదృష్టవంతుణ్ణి' తన సంతోషాన్ని కనపర్చాడు.

జానకి బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి!

'పొండి, మామయ్యా!' అంటూ ముఖాన్ని చేతులతో కప్పుకొని తుర్రుమంది లోపలికి.

◆ ◆ ◆

చల్లనిరాత్రి! వెన్నలాంటి వెన్నెల!

పట్టు పాన్పుపై సువాసనలు వెదజల్లే సన్నజాజులు నక్షత్రాల్లా మిలమిలా మెరుస్తున్నాయి. పడపకచి, అగరువత్తుల సువాసనతో, పన్నీటి జల్లుల పరిమళంతో నిండి పోయింది.

మృదువైన చెయ్యి భుజంపై పడింది. వెనక్కు తిరిగి చూచాడు కుమార్. తెల్లని సిల్కు చీరతో లేతగులాబి రంగు జాకెట్టుతో భువికి దిగివచ్చిన పద్మాధిపిలా అగుపించింది జానకి.

'కోపమా?' గడ్డంక్రింది వ్రేలునుంచి ముఖంను పైకెత్తుతూ అడిగింది.

'దేనికి' కొంటెగా నవ్వాడు.

'ఆ దినం ఎవ్వరికి చెప్పకుండా వచ్చినందుకు'

'దానికి నాకెందుకు కోపం. ఉన్నా ఎవరిమీద చూపించేది?'